సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 340 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | గురువారం 12-02-2026

## 11వ తేదీ.. 11 మంది.. 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారుగా



❄గవర్నర్ ప్రసంగానికి పదేపదే ఆటంకం కలిగించిన వైసీపీ ఎమ్మెల్యేలు

❄ప్రసంగం కొనసాగుతుండగానే జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేల వాకౌట్

❄11వ తేదీన 11 నిమిషాలకు మించి వారు సభలో లేరన్న అయ్యన్నపాత్రుడు

❄చాలాకాలం తర్వాత ఏపీ అసెంబ్లీకి వచ్చిన జగన్.. కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు.

చాలాకాలం తర్వాత ఏపీ అసెంబ్లీకి వచ్చిన జగన్.. కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు. అసెంబ్లీ వాయిదా తర్వాత లాబీలో కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో ముచ్చటించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. మిగతా 2లో

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ..ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో సవాళ్లను తట్టుకుని నిలబడగలిగిందని కితాబిచ్చారు.

దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు.

2019 తర్వాత రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, విద్యుత్, సాగునీటిపారుదల రంగాలు తీవ్ర తిరోగమనం చెందాయని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు.

చేదు అనుభవాలతో విసిగివేసారిన ఏపీ ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని తెలిపారు.

ప్రస్తుతం తమ ప్రభుత్వం పునరుద్ధరణ దశ నుంచి ప్రగతిపథం వైపు పయనిస్తోందని అన్నారు.

సూపర్-6 ఇతర సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు.

ప్రస్తుతం అభివృద్ధి కార్యకలాపాలను పునఃప్రారంభించడంపైనే ప్రధానంగా దృష్టి పెట్టామని గవర్నర్ తెలిపారు.

### రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ

# నిర్మాణమే లక్ష్యం

**గవర్నర్ ప్రసంగం బాయ్‌కాట్.. వైసీపీ వాకౌట్**

**2019 తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు..**

**ప్రగతిపథం వైపు ప్రయాణం..**

**విధానాలు, వ్యవస్థలు, వ్యయ ప్రాధాన్యతలలో కీలక సవరణలు చేశాం**



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ..ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో సవాళ్లను తట్టుకుని నిలబడగలిగిందని కితాబిచ్చారు.దీర్ఘకాలిక ప్రయోజనాలను మిగతా 2లో

## శాఖాపరంగా, వ్యక్తిగతంగా ఎక్కడా తప్పు చేయలేదు



✠ఎవరో ఉద్దేశపూర్వకంగా రాసి ఉంటారు

✠తన కుటుంబం ఆందోళన చెందుతోందన్న కందుల దుర్గేశ్

✠మావోయిస్టుల పేరుతో వచ్చిన బెదిరింపు లేఖపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు.

మావోయిస్టుల పేరుతో వచ్చిన బెదిరింపు లేఖపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు. ఈ బెదిరింపు లేఖతో తన కుటుంబం ఆందోళన చెందుతోందని మిగతా 2లో

### కూటమి ప్రభుత్వం కావాలనే గవర్నర్‌తో

# తప్పుడు ప్రసంగం చేయిస్తోంది

**వైఎస్సార్‌సీపీ నిరసనలతో దద్దరిల్లిన సభ**

ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు.

గవర్నర్ ప్రసంగంలో అన్ని అబద్దాలు, అసత్యాలు ఉన్నాయని.. కూటమి ప్రభుత్వం కావాలనే గవర్నర్‌తో తప్పుడు ప్రసంగం చేయిస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపించారు.



ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అయితే, గవర్నర్ ప్రసంగంలో అన్ని అబద్దాలు, అసత్యాలు ఉన్నాయని.. కూటమి ప్రభుత్వం కావాలనే గవర్నర్‌తో తప్పుడు ప్రసంగం చేయిస్తోందని మిగతా 2లో

## దేశ ప్రయోజనాలు తాకట్టు పెట్టారా?



లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని ఆయన ఒక 'లొంగుబాటు'గా అభివర్ణించారు.

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా 2లో

### అసెంబ్లీకి ప్రతి ఎమ్మెల్యే రావాలని,

# సమయ పాలన పాటించాలి

**అన్ని విషయాలు నోట్ చేస్తా**

ఎప్పటికప్పుడు వివరించాలి...

కూటమి ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎన్డీయే శాసనసభా పక్ష నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు.

40 మంది ఎమ్మెల్యేలను పిలిపించుకుని అసెంబ్లీ సమావేశాల సమయంలో మాట్లాడతానని చెప్పారు.



కూటమి ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎన్డీయే శాసనసభా పక్ష నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా 2లో


## అమెరికా మమ్మల్ని టాయిలెట్ పేపర్ కంటే హీనంగా వాడింది



**జిహాద్ కోసం కాదు, అమెరికా మద్దతు కోసమే యుద్ధాల్లో పాల్గొన్నాం**

ఆఫ్ఘనిస్థాన్ విషయంలో అమెరికా తమ దేశాన్ని ఒక టిష్యూ పేపర్‌లా వాడుకుని వదిలేసిందని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో జాతీయ భద్రత, ఉగ్రవాదంపై మిగతా 2లో

## స్కూల్‌లో కాల్పుల కలకలం.. 10 మంది మృతి



కెనడాలోని బ్రిటీష్ కొలంబియా ప్రాంతంలోని టంబ్లర్ రిడ్జ్ సెకండరీ స్కూల్‌లో కాల్పుల ఘటన చోటుచేసుకుంది.

కొలంబియా: కెనడాలోని బ్రిటీష్ కొలంబియా ప్రాంతంలోని టంబ్లర్ రిడ్జ్ సెకండరీ స్కూల్‌లో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఈ దారుణంలో ఆరుగురు విద్యార్థులు, సిబ్బంది మిగతా 2లో

## చమురు కొనకుండా భారత్‌ను అడ్డుకుంటోంది



అమెరికాకు కావాల్సింది ఆర్థికపరమైన ఆధిపత్యం

అందుకే ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షలు

రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఆరోపణలు

మాస్కో: ప్రపంచ దేశాలపై ఆర్థికపరమైన ఆధిపత్యం సాధించేందుకు అమెరికా టారిఫ్‌లు, ఆంక్షలు, ప్రత్యక్ష నిషేధాల వంటి అనేక రకాల అక్రమ విధానాలను అమలు చేస్తోందని మిగతా 2లో

## వేలాది మంది విద్యార్థులకు చదువులో ఆర్థిక భారం తగ్గుతుంది



❖ఏపీ విద్యార్థులకు గుడ్‌న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్

❖అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ఛాంబర్ కు వెళ్లి కలిసిన నారా లోకేశ్

❖గవర్నర్ ప్రసంగం అనంతరం అసెంబ్లీ రేపటికి వాయిదా

❖తాజా రాజకీయ పరిణామాలపై చర్చించిన పవన్, లోకేశ్

ఏపీ విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభవార్త చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మిగతా 2లో

హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని వైసీపీ చూస్తోందని ఆరోపణ

వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా 11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు.

వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు.

దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ హిందూమతాన్ని గౌరవిస్తారని అన్నారు.

మన ప్రభుత్వంపై జగన్, ఆయన పార్టీ చేసే కుట్రలను గుర్తించాలని అన్నారు.అనంతరం, పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే అవసరమైన విషయం ఎంత మాట్లాడామనేది ముఖ్యమని అన్నారు.

### వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ

# అప్రమత్తంగా ఉండాలి

**కూటమికి విఘాతం కలిగించొద్దు: డిప్యూటీ సీఎం పవన్**

**చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం**

**వైసీపీ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి**

వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా 11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు.అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం

వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు.



కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో మిగతా 2లో

## పోలవరంపై రాజీపడొద్దు.. ఏపీని అప్పుల కుప్పగా మార్చొద్దు



▶▶20 నెలల్లోనే రూ.3.20 లక్షలకోట్ల అప్పులా?

▶▶పోలవరం ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదింపు ఆంధ్రులకు తీరని ద్రోహం

▶▶వైఎస్ జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ సరికాదు

తమ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి స్పష్టం చేశారు. పోలవరం ఎత్తు తగ్గించి ఆంధ్రప్రదేశ్ రైతులకు అన్యాయం మిగతా 2లో

# ఊరి బడిని కాపాడుకుందాం

పోస్టర్ ఆవిష్కరణ

యూటీఎఫ్




**ప్యాపిలి ఫిబ్రవరి 11(సీమ కిరణం న్యూస్) :** యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఫిబ్రవరి నెల నుండి బడి ఈడు పిల్లలను అందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చే కార్యక్రమం యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రం లోని అన్ని జిల్లాలు,అన్ని మండలాలు,అన్ని గ్రామాల్లో యూటీఎఫ నాయకులు, కార్యకర్తలు ఈ స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో పాల్గొని విజయవంతం చేయాలని. ఎక్కువ మంది పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్చాలని యూటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ అన్నారు.పాఠశాలల అనంతరం ప్యాపలి ఎంఆర్సి నందు జరిగిన ఈ కార్యమానికి సంబంధించిన పోస్టర్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ ఆవిష్కరించారు కార్యక్రమంలో యూటీఎఫ్ ప్యాపలి మండల అధ్యక్షులు రాజేంద్ర,సహాధ్యక్షులు నాగమణి,జిల్లా కౌన్సిలర్స్ షేక్షావలి ,అమీర్ బాషా ,బాషా,అస్మా బేగం,శ్రావణి,రాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడికి ఘన నివాళి





**డోన్ టౌన్, ఫిబ్రవరి 11,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయనను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సందు వెంకటరమణ మాట్లాడుతూ సమాజంలోని చిట్టచివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు అందాలంటూ, సుపరిపాలనకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు, ఒక రాజకీయ శాస్త్రవేత్త ఆయన వర్ధంతి రోజున సమర్పణ దివాస్ గా మనం జరుపుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు బండి కిరణ్, డోన్ మండల అధ్యక్షుడు బొంకూరి రవికుమార్, సీనియర్ నాయకులు బొగ్గరపు నటరాజ్ , సురేష్ , నంద్యాల జిల్లా ఐటీ కన్వీనర్ వీరేష్, డోన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆలా శివ ప్రకాష్ డోన్ పట్టణ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో సబ్ కోర్ట్ అదనపు కోర్టుకు నిధులు మంజూరు చేయాలి

సీఎంకు వినతి



**ఎమ్మిగనూరు ప్రతినిధి ఫిబ్రవరి 11 (సీమ కిరణం న్యూస్) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఎమ్మిగనూరు లో సబ్ కోర్ట్,అదనపు కోర్టుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రషీద్ వినతి పత్రం అందజేశారు. బుధవారం ఎమ్మెల్యే బివి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి ఎమ్మిగనూరు లో సబ్ కోర్ట్ (సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్) మరియు అదనపు కోర్ట్ ఏర్పాటు కు ఫైనాన్స్ అప్రూవల్ ఇవ్వాలి అని, గోనెగండ్ల మండలాన్ని పత్తికొండ కోర్టు నుండి కోర్ట్ జురిడిక్షన్ (పరిదిని) ఎమ్మిగనూరు కోర్ట్ లో కలపాలని కోరారు.

# మా బీజేపీ ఎమ్మెల్యే కు అవమానం

బీజేపీ పట్టణ అధ్యక్షులు దయ సాగర్



**ఎమ్మిగనూరు ప్రతినిధి ఫిబ్రవరి 11 (సీమ కిరణం న్యూస్) :** మొన్న జరిగిన మా కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎమ్మిగనూరు నియోజకవర్గం కలగట్ల గ్రామంలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అక్కడ జరిగినటువంటి కార్యక్రమంలో మా భారతీయ జనతా పార్టీ ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథికి కనీస గౌరవం దక్కలేదని దీన్ని మేము తీరువంగా ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి స్టేజ్ పైన మాట్లాడే సందర్భంగా మా బిజెపి శాసనసభ్యులు ఒక మూలన నిలుచొని ఉన్నాడని అక్కడ ఉన్నటువంటి అధికారులు కానీ కూటమి నాయకులు కానీ కనీసం ఆయనకు ఒక కుర్చీ కూడా ఏర్పాటు చేయలేదు ఈ విషయంపై మేము రాష్ట్రస్థాయి కూటమి పెద్దలకు తెలియజేస్తున్నామని జిల్లాలోనే మా భారతీయ జనతా పార్టీ ఏకైక శాసనసభ్యులైనటువంటి డాక్టర్ పార్థసారథికి ఈ విధంగా అవమానం జరగడం చాలా బాధాకరం రాష్ట్ర పెద్దోళ్లేమో ఈ కూటమి ప్రభుత్వం రాబోయే 20 ఏళ్లు కొనసాగాలంటే అంటున్నారు కానీ ఇక్కడ మా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మాత్రం ఎమ్మెల్యే స్థాయిగా ఉన్న వ్యక్తికి ఈ విధంగా అవమానించటం చాలా బాధాకరం ఒక బీసీ శాసనసభ్యుడికి ఈ విధంగా అవమనించటం చాలా బాధాకరమని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దయ సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

సార్వత్రిక సమ్మె కరపత్రాలు విడుదల

సిపిఐ ,ఏఐటీయుసి, సిఐటీయు, ఐఎఫ్టియు



**ప్యాపిలి ఫిబ్రవరి 11 (సీమ కిరణం న్యూస్) :** పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన మండల కార్యదర్శి మహేష్ లు సార్వత్రిక సమ్మె కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను ఉద్యోగులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్స్ 21/11/2025 తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి 29 కార్మిక చట్టాలు రద్దయ్యాయి.కేరళ రాష్ట్రం ఒక్కటే కొత్త లేబర్ కోడ్ అమలుకు నిరాకరించింది బీహార్ ఎన్నికల్లో నెగ్గిన వారానికి కేంద్రం బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ ను అమలులోకి తెచ్చింది విద్యుత్ సవరణ బిల్లును, విత్తనాల సవరణ బిల్లును, బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వం రంగాం సిద్ధం చేసింది రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా( 520 సంఘాలు) ఫిబ్రవరి 12న సమ్మెకు పిలుపునిచ్చాయి. కార్పొరేట్ లో ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కోడ్ లు అమలులోకి తెచ్చింది కార్మిక వర్గాన్ని మరింత దోచుకోవడానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయనిదే వారి విధానం కార్మిక వర్గానికి ఇప్పుడు ఉన్న హక్కులను కూడా తొలగించడమే లేబర్ కోడ్ సారాంశం ఇప్పటివరకు కార్మిక చట్టాల్లో ఉన్న సారాంశాన్ని పిండి వదిలేసి పిప్పి ఈ లేబర్ కోడ్ లు కేంద్రం బిజెపి ప్రభుత్వం ప్రజల డబ్బులు కోట్ల రూపాయలు లేబర్ కోడ్ లు గొప్పవని ప్రచారానికి యాడ్స్ ఖర్చు పెడుతున్నారు లేబర్ కోర్టులో ఒక్కడుంటే ఒకటైన కార్మికులకు ఉపయోగపడే అంశం ఉందా? అని సవాల్ చేస్తున్నాం ప్రభుత్వ ప్రకటనలో' ఆ నుంచి 'క్ష వరకు అన్ని అబద్ధాలే కావున ఈ సమ్మె రైతు లు,కౌలురైతు, హమాలి సంఘం,వ్యవసాయ కార్మిక సంఘాలతో సమన్వయంతో విజయవంతం చేయాలని కోరుతున్నాం పోరాటం ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా మారుమోగాలి. ఈ సమ్మెలో భాగంగా ప్రదర్శనలు ర్యాలీలతో కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మన నిరసన గళాన్ని విప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు, హమాలి సంఘం నాయకులు, గోవిందు, శ్రీనివాసులు, రమేష్, పెద్ద శీను, ఓబులేసు, ఖలీల్, పులి, చింతల కొండ శీను. తదితరులు నాయకులు పాల్గొన్నారు

# 13 వ తేదీన ఎస్ టి యు ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం



**డోన్ టౌన్, ఫిబ్రవరి 11,(సీమ కిరణం న్యూస్):** కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు పర్చడములో నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా ఈ నెల 13 వ తేదీన ఎస్ టి యు ఆధ్వర్యంలో నిర్వహించే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ టి యు రాష్ట్ర నాయకులు జీ.వి రమణ, రీజనల్ కన్వీనర్ సి.దేవేంద్రప్ప పేర్కొన్నారు. డోన్ ఎస్టియు కార్యాలయంలో మండల ఎస్టీయూ అధ్యక్షుడు రామ మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జే .ఎం డిఇక్బాల్ మాట్లాడుతూ ఎస్టియు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మొదటి దశలో భాగంగా గత నెల 30 తేదీన తహసీల్దారులకు వినతి పత్రం సమర్పించామని రెండో దశలో భాగంగా 13వ తేదీన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టామని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**డిమాండ్లు**

1. ప్రభుత్వం వెంటనే 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలి
2. ఆలస్యం చేయకుండా వెంటనే 12వ పిఆర్సి కమిషన్ను ఏర్పాటు చేయాలి
3. పెండింగ్ లో ఉన్న టీ లను వెంటనే చెల్లించాలి
4. దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం అప్లై చేసిన సంపాదిత సెలవులను వెంటనే చెల్లించాలి
5. 2003 డీఎస్సీ టీచర్లను వెంటనే ఓ పి ఎస్ పరిధిలోకి తీసుకురావాలి
6. ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న దాదాపు 34 వేల కోట్ల రూపాయలను చెల్లించాలి.
7. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఏ.విశ్వనాథ్ ఆర్థిక కార్యదర్శి రామదాసు, సీనియర్ నాయకులు టి.శ్రీనివాసులు, కిరణ్ కుమార్, ముబారక్, శివరామయ్య, మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబులాపురం మిట్టవద్దవైభవంగా కాశిరెడ్డి నాయన మహోత్సవం







**డోన్ టౌన్, ఫిబ్రవరి 11,(సీమ కిరణం న్యూస్):** మండలంలోని ఓబులాపురం మెట్ట దగ్గర వెలసిన కాశిరెడ్డి నాయన 21వ ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా కాశిరెడ్డి నాయన కమిటి సభ్యులు, పెద్దలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం గణపతి పూజతో ప్రారంభమైన వేడుకలు బుధవారం తీర్థ ప్రసాద వినియోగాలలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఎద్దుల పోటీలు తిలకించేందుకు పలు గ్రామాల నుండి రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి తిలకించారు. ఈ సందర్భంగా కోలాటం, దాండియా నిర్వహించారు.కాశిరెడ్డి నాయన కమిటీ వారిచే గుండు పందెం పోటీ లో పలువురు పాల్గొన్నారు. ఈ పందెంలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ 3000, రెండవ బహుమతి రూ 2000, మూడు 1000, నాల్గవ బహుమతి రూ500 అందజేశారు. కాశిరెడ్డి నాయన భక్త బృందం గ్రామాల నుంచి భారీగా తరలి వచ్చిన భక్తులకు అన్ని సదుపాయాలకు కల్పించారు.

# ఆలయాల పేరిట వచ్చే నకిలీ వెబ్ సైట్ లు, యాప్ లు నమ్మవద్దు

భక్తులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 11 (సీమ కిరణం న్యూస్) :** మహ శివరాత్రి సంధర్బంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సైబర్ నేరగాళ్లు ఆలయాల పేరిట నకిలీ వెబ్సైట్లు, యాప్ లు సృష్టించి మోసాలకు పాల్పడతారని భక్తులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం తెలిపారు. వివిధ శైవ క్షేత్రాలకు భారీగా భక్తులు తరలివెళ్లే అవకాశం ఉన్నందున, ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకొని కొందరు సైబర్ నేరగాళ్లు సత్రాలు లేదా వసతి గదుల బుకింగ్ , ఆన్లైన్ దర్శన టికెట్లు,ప్రత్యేక పూజల పేర్లతో నకిలీ వెబ్సైట్లు, లింకులు సృష్టించి మోసాలకు పాల్పడుతుంటున్నారన్నారు. భక్తులు, ప్రజలు ఈ సంధర్బంగా కింది సూచనలను తప్పనిసరిగా పాటించాలని కర్నూలు ఎస్పీ తెలిపారు. దర్శన టికెట్లు , సత్రాలు లేదా గదులు, ప్రత్యేక పూజల బుకింగ్ కోసం కేవలం అధికారిక ఆలయ వెబ్సైట్లు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన యాప్లను మాత్రమే ఉపయోగించాలి. సోషల్ మీడియా, వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే అనుమానాస్పద లేదా తెలియని లింకులపై క్లిక్ చేయకూడదు. తక్కువ ధరలతో సోషల్ మీడియాలో ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ టెలిగ్రాశ్ లలో వచ్చే ప్రకటనలను నమ్మకూడదు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు నంబర్, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోకూడదు. ఆన్లైన్ చెల్లింపులు కన్ఫర్మేషన్ మెసేజ్ను పరిశీలించాలి. బ్యాంక్ అధికారులు, దేవాలయ సిబ్బంది ఎప్పుడూ ఓటీపీ లు లేదా పిన్ నంబర్లు అడగరు. ఏదైనా సైబర్ మోసానికి గురైనట్లయితే వెంటనే 1930 సైబర్ హెల్ప్లైన్ నంబర్కు ఫోన్ చేయాలి లేదా సైబరక్రైమ్.గవర్నమెంట్.ఇన్ వెబ్సైట్లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. భక్తులందరూ అప్రమత్తంగా ఉండి, సురక్షితంగా మహా శివరాత్రి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# ఫిబ్రవరి 17 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరూ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చూడాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 11 (సీమ కిరణం న్యూస్) :** విద్యార్థులందరూ తప్పనిసరిగా నులి పురుగులు నివారించే అల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో ఈ నెల 17 వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 17 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ విద్యాశాఖల అధికారులను, ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు..అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటిఐ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరిచేత ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు కూడా వేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 6 నెలలకు ఒక సారి 1సం. నుండి 19 సం.ల లోపు చిన్నారులకు, విద్యార్థులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు..1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల ఉన్న వారికి ఒక మాత్ర వేసుకోవాలన్నారు. నులిపురుగులు శరీరంలో ఉండడం వల్ల చదువులో ఏకాగ్రత లోపించడం, రక్తహీనత, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయన్నారు. విద్యార్థులు ఈ మాత్రలు తీసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అల్బెండజోల్ మాత్రలను పిల్లలకు పంపిణీ జరుగుతుందని, ఒక వేళ ఆ రోజున మాత్రలు వేసుకోని పక్షంలో వారికి మాప్ అప్ కార్యక్రమం ద్వారా ఈనెల 24 వ తేదీన అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, ఐసిడిఎస్ పిడి విజయ, సంబధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా ప్రభుత్వ శాఖలు సేవలను అందించాలి

జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు కలెక్టరేట్ ఫిబ్రవరి 11(సీమ కిరణం న్యూస్) :** ప్రజలు సంతృప్తి చెందేలా ఆయా ప్రభుత్వ శాఖలు సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల పనితీరుపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి సేకరిస్తున్న ఫీడ్ బ్యాక్ సానుకూలంగా వచ్చే విధంగా ఆయా శాఖలు మంచి సేవలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశంలో జిల్లా ర్యాంక్ ముందు స్థానంలో ఉండాలని కలెక్టర్ సూచించారు. రేషన్ కు సంబంధించి రేషన్ సరుకులు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సరుకుల నాణ్యత బాగుండేలా చూడాలని డీఎస్ఓను ఆదేశించారు. దీపం కు సంబంధించి గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రవర్తన మర్యాదగా ఉండాలని, బిల్లు మొత్తం కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేయకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఎస్వో ను ఆదేశించారు. విద్యుత్ సేవలకు సంబంధించి విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండి, విద్యుత్ సరఫరా లో లోపాలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ ఎస్ ఈ ని ఆదేశించారు. పాఠశాల విద్యకు సంబంధించి పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరయ్యేలా చూడాలని, పిల్లలకు అర్థమయ్యేలా విద్యాబోధన ఉండాలని కలెక్టర్ డిఇఓ ను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డించాలని, రుచి, నాణ్యత బాగుండాలని, వేరు శనగ చిక్కి కూడా నాణ్యతగా ఉండేలా చూడాలని కలెక్టర్ డిఇఓ ను ఆదేశించారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని, కచ్చితంగా హాజరు నమోదు చేయాలని కలెక్టర్ జడ్పీ సీఈవో ను ఆదేశించారు. ప్రజలకు మంచి సేవలు అందించి రిజిస్ట్రేషన్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ జిల్లా రిజిస్ట్రార్ ను ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డీఎస్వో రాజా రఘువీర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ప్రదీప్ కుమార్, డిఇఓ సుధాకర్, సమగ్ర శిక్ష ఏపీసీ లోకరాజు, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్..! ఆ 25 రైళ్లలో IRCTC ఇ-ప్యాంట్రీ సేవలు ప్రారంభం




భారతీయ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ 25 లాంగ్ డిస్టెన్స్ రైళ్లలో ఇ-ప్యాంట్రీ సేవను ప్రారంభించింది. ప్రయాణికులు తమకు నచ్చిన భోజనాన్ని ముందస్తుగా బుక్ చేసుకోవడానికి, ఎంపిక చేసిన స్టేషన్లలో వాటిని డెలివరీ పొందడానికి ఈ వ్యవస్థ వీలు కల్పిస్తుంది. ఇది సుదీర్ఘ ప్రయాణంలో ఎక్కువ సౌలభ్యాన్ని, సరసమైన ధరలో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుంది. 25 లాంగ్ డిస్టెన్స్ మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ఇ-ప్యాంట్రీ సేవను ప్రారంభించింది. ఈ 25 రైళ్లలో ఎక్కువ భాగం తూర్పు మధ్య రైల్వే పరిధిలో నడుస్తున్నాయి. ఐఆర్‌సిటిసి న్యూఢిల్లీ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పిఆర్ఓ) వికె భట్టి ప్రకారం.. కొత్తగా ప్రవేశపెట్టిన వ్యవస్థ ప్రయాణీకులు తమకు నచ్చిన భోజనాన్ని ముందస్తుగా బుక్ చేసుకోవడానికి, మార్గమధ్యలో ఎంపిక చేసిన స్టేషన్లలో వాటిని డెలివరీ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఇది సుదీర్ఘ ప్రయాణంలో ఎక్కువ సౌలభ్యాన్ని అందిస్తుంది. ముఖ్యంగా అత్యంత సరసమైన ధరకు ప్రామాణిక ఆన్‌బోర్డ్ క్యాటరింగ్ కంటే తమకు నచ్చిన భోజనాన్ని ప్రయాణికులు పొందే విధంగా ఈ చొరవ తీసుకున్నారు. ఈ-ప్యాంట్రీ మోడల్ కింద ప్రయాణీకులు ఆథరైజ్డ్ సెల్లర్ ద్వారా అందుబాటులో ఉన్న విస్తృత శ్రేణి ఆహార ఎంపికల నుండి ఎంచుకోవచ్చు. నియమించబడిన స్టేషన్లలో డెలివరీని ఎంచుకోవచ్చు. తాజా భోజనాన్ని సకాలంలో అందిస్తుంది. ఈ సౌకర్యం ప్రయాణీకుల ఆహార ప్రాధాన్యతలపై మెరుగైన నియంత్రణను ఇవ్వడం ద్వారా వారికి సంతృప్తిని పెంచుతుందని భట్టి చెప్పారు. జయనగర్-న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్ (12561/12562), దానాపూర్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (12791/12792), బరౌని-అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్ (19483/19484), జయనగర్-లోక్మాన్ తిలక్ ముంబై ఎక్స్‌ప్రెస్ (11061/11062) లలో ప్రయాణించే వారికి ఈ సౌకర్యం ఎక్కువగా ఉపయోగపడనుందని భట్టి అన్నారు. ఈ విధానానికి వచ్చే స్పందనతో రాబోయే రోజుల్లో ఈ-ప్యాంట్రీ సేవను మరిన్ని రైళ్లకు విస్తరించే అవకాశం ఉందని, డిజిటల్ పద్ధతుల ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేయవచ్చని, ప్రయాణ సమయంలో నగదు లావాదేవీల అవసరాన్ని తొలగిస్తామని, ఈ-ప్యాంట్రీ సేవను బుక్ చేసుకునే ప్రయాణీకులందరికీ భోజన ధృవీకరణ కోడ్ (వీఎజ) ఇవ్వబడుతుందని ఆయన అన్నారు. ప్రయాణీకులు ఈ-ప్యాంట్రీ సేవ గురించి వివరాలను సైట్ www.irctc.co.in లో చూడవచ్చు అని భట్టి తెలిపారు.

# వందే భారత్ స్లీపర్ రైళ్లల్లో కొత్త రూల్స్.. రైల్వేశాఖ బిగ్ డెసిషన్.. కొత్తగా మరో కోటా

వందే భారత్ స్లీపర్ రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్. రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఈ రైళ్లల్లో ప్రత్యేక కోటాను అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే అమృత్ భారత్ సెకండ్ వెర్షన్ రైళ్లల్లో కూడా ఈ సదుపాయం కల్పించనుంది. దేశంలోని రైల్వే ప్రయాణికులకు రైల్వేశాఖ భారీ గుడ్‌న్యూస్ తెలిపింది. వందే భారత్ స్లీపర్‌తో పాటు అమృత్ భారత్-×× రైళ్లల్లో నియమాలను మార్చింది. టికెట్ల కేటాయింపుల్లో పలు మార్పులకు రైల్వే బోర్డు శ్రీకారం చుట్టింది. ఈ రైళ్లల్లో ఇక నుంచి ఎమర్జెన్సీ కోటాను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దీంతో అత్యవసర పరిస్థితుల్లో జర్నీ చేసేవారికి ఎమర్జెన్సీ కోటా కింద టికెట్లు లభించనున్నాయి. ప్రత్యేక సమయాల్లో రైల్వే ప్రయాణికులు సీటు, బెర్త్ పొందటం సులభవుతుంది. ఈ మేరకు రైల్వేశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వివరాలేంటో ఒకసారి చూద్దాం.



**అత్యవసర కోటా వివరాలు**

అత్యవసర ప్రయాణం చేసేవారి కోసం రైల్వేశాఖ ఎమర్జెన్సీ కోటా ప్రవేశపెట్టింది

ఏడు కంటే ఎక్కువ స్లీపర్ క్లాస్ కోచ్‌లు ఉన్న అమృత్ భారత్ - I రైళ్లల్లో 24 బెర్త్‌ల అత్యవసర కోటా ఉంటుంది

ఇక వందే భారత్ స్లీపర్ రైళ్లల్లో ఫస్ట్ క్లాస్ ఏసీ కోచ్‌ల్లో వీక్ డేస్‌లో 4 బెర్త్‌లు, వీకెండ్‌లో 6 బెర్త్‌లు అత్యవసర కోటాకు కేటాయించారు

ఇక వందే భారత్ స్లీపర్ ట్రైన్లల్లో సెకండ్ ఏసీలో వీక్ డేస్‌లో 20 బెర్త్‌లు, వీకెండ్స్‌లో 30 బెర్త్‌లు ఎమర్జెన్సీ కోటాలో ఉంటాయి

ఇక వందే భారత్ స్లీపర్ రైళ్లల్లో థర్డ్ క్లాస్ ఏసీ కోచుల్లో వీక్ డేస్‌లో 24 బెర్త్‌లు, వీకెండ్‌లో 42 బెర్త్‌లు అత్యవసర కోటాలో కేటాయిస్తారు

**అత్యవసర కోటా వల్ల ఉపయోగాలు**

ముందస్తు రిజర్వేషన్ లేదా నో బుకింగ్ తేదీలలో ఏది ముందు వస్తే దాని నుంచి అత్యవసర కోటా అమలు చేస్తారు

అత్యవసరంగా ఏదైనా ప్రాంతానికి వెళ్లాలనునేవారికి ఇది ఉపయోగపడుతుంది

పరిస్థితులకు అనుగుణంగా ఈ కోటాను సర్దుబాటు చేస్తామని రైల్వేశాఖ స్పష్టం చేసింది

జోన్లు, సీట్ల లభ్యతను పరిశీలించిన అనంతరం ఈ కోటా బెర్త్‌లను సర్దుబాటు చేయనున్నారు

ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లోని హౌరా నుంచి అస్సాంలోని గౌహతి వరకు వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌ను రైల్వేశాఖ నడుపుతోందిజ. త్వరలో మరిన్ని స్లీపర్ రైళ్లు రానున్నాయి. ప్రస్తుతం 230 స్లీపర్ రైళ్లు తయారీ దశలో ఉన్నాయి. ఈ ఏడాదిలో దేశవ్యాప్తంగా మరిన్ని ప్రాంతాలకు రైళ్లను విస్తరించున్నారు

ఇక దేశవ్యాప్తంగా 12 అమృత్ భారత్ సెకండ్ వెర్షన్ రైళ్లు నడుస్తున్నాయి

ఇక నుంచి ఏయే కోటాలు ఉంటాయంటే..

ఇప్పటివరకు వికలాంగులు, గర్భిణీ స్త్రీలు, సీనియర్ సిటిజన్లు, డ్యూటీ పాస్ ఉన్నవారికి ప్రత్యేక కోటా కింద సీట్లు కేటాయిస్తున్నారు. ఇప్పుడు అత్యవసర కోటాను కూడా కొత్తగా వందే భారత్ స్లీపర్ రైళు ,, అమృత్ భారత్ రైళ్లల్లో ప్రవేశపెట్టారు.

# అమల్లోకి కొత్త ఆధార్ కార్డు రూల్స్..
# పూర్తిగా నిబంధనలు మార్చిన కేంద్రం.. కీలక మార్పులు ఇవే..




ఆధార్ కార్డు వినియోగదారులు అలర్ట్. ఈ నెల నుంచే ఆధార్ కార్డ్ కొత్త నియమాలు అమల్లోకి వచ్చాయి. ఆధార్ వివరాల అప్డేట్ మరింత ఈజీ అవ్వడంతో పాటు బయోమెట్రిక్ వివరాల్లో యూఐడీఏఐ పలు మార్పులు చేసింది. వీటి గురించి ప్రతీఒక్కరూ తెలుసుకోండి. ఆధార్ కార్డ్ అనేది రోజువారీ జీవితంలో ప్రభుత్వ సేవలతో పాటు ఇతర సేవలకు అతి ముఖ్యమైన ధృవీకరణ పత్రంగా మారిపోయింది. బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం దగ్గర నుంచి సిమ్ కార్డ్ పొందడం, ప్రభుత్వ పథకాలు లేదా సబ్సిడీలు పొందటం.. ఇలా ఆధార్ అనేది ప్రతిచోటా అవసరమవుతుంది. దీంతో ఆధార్ నియమాల్లో జరిగే మార్పులు కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేస్తాయి. సురక్షితంగా, డిజిటల్‌గా ఆధార్ వినియోగించుకునేందుకు ఫిబ్రవరి 2026లో UIDAI అనేక మార్పులు చేసింది. ఆధార్‌ను క్రమం తప్పకుండా ఉపయోగించేవారు తప్పనిసరిగా ఈ మార్పుల గురించి తెలుసుకోవాల్సిన అవసరముంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి**

ఆధార్ వినియోగదారులు తప్పనిసరిగా బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేసుకోవాలి. గత 10 సంవత్సరాలలో వేలిముద్రలు, ఐరిస్ స్కాన్‌ను అప్‌డేట్ చేసుకోని వ్యక్తులు త్వరగా పూర్తి చేయాలని ఖ××ణూ× స్పష్టం చేసింది. కొన్నిసార్లు ఫ్రింగర్ ఫ్రింట్ ద్వారా ఆధార్ వెరిఫికేషన్ సమయంలో పాత బయోమెట్రిక్ డేటా సరిగ్గా మ్యాచ్ అవ్వడం లేదు. దీంతో బ్యాంకింగ్, సిమ్, ఇతర ప్రభుత్వ ప్రయోజనాల కోసం ఆధార్‌ను ఉపయోగించేటప్పుడు వెరిఫికేషన్ ఫెయిల్యూర్ అవుతుంది. ఇక 15 సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ చేయించడం తప్పనిసరి. చిన్న వయస్సులో తీసుకున్న బయోమెట్రిక్ వివరాలు ఇప్పుడు పనిచేయవు. దీంతో ఇప్పుడు మళ్లీ కొత్తగా ఇవ్వాల్సి ఉంటుంది.


**ఫేస్ రికగ్నిషన్ అప్డేట్**

ఇక ఆధార్ ఈకేవైసీ ప్రక్రియ కూడా యూఐడీఏఐ అప్‌గ్రేడ్ చేసింది. గతంలో వేలిముద్రలు, ఐరిస్ ఆధారంగా వెరిఫికేషన్ చేసేవారు. కానీ వృద్ధులు, కార్మికుల్లో చేతివేళ్లు అరిగిపోయిన వారికి బయోమెట్రిక్ ధృవీకరణ సమయంలో సమస్యలు ఎదురవుతున్నాయి. దీనిని పరిష్కరించడానికి UIDAI ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని విస్తరిస్తోంది. దీంతో గుర్తింపును నిర్ధారించడానికి మీ ముఖాన్ని అదనపు ఆప్షన్‌గా ఉపయోగించవచ్చు. ఈకైవేసీ మరింత వేగంగా పూర్తి అవ్వడంతో పాటు కేవలం వేలిముద్రలపై మాత్రమే ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

**మొబైల్, అడ్రస్ అప్డేట్ ఈజీ**

ఇక కేంద్ర ప్రభుత్వం కొత్త ఆధార్ యాప్ ఇటీవల తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా మొబైల్ నెంబర్, అడ్రస్ సులువుగా అప్డేట్ చేసుకోవచ్చు. మీరు ఎక్కడినుంచైనా ఆధార్ నెంబర్ అప్డేట్ చేసుకోవచ్చు. గతంలో ఆధార్ సెంటర్ లేదా యూఐడీఏఐ పోర్టల్‌లోకి వెళ్లి వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి వచ్చేంది. కానీ ఇప్పటినుంచి కేవలం ఈ ఆధార్ యాప్ ఉపయోగించి మీ మొబైల్ నుంచి అడ్రస్, మొబైల్ నెంబర్ వంటివి సులువుగా నిమిషాల్లోనే మార్చుకోవచ్చు. ఇక మీ కుటుంబసభ్యుల ఆధార్ వివరాలు అన్నీ ఒకేచోట ఉంచుకోవచ్చు.

# గ్యాస్ ఎక్కువ రోజులు రావాలా.. అయితే ఈ సింపుల్ టిప్స్ పాటించండి! డబ్బు ఆదా చేసుకోండి!



గ్యాస్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, వంటగదిలో కొన్ని తెలివైన చిట్కాలతో గ్యాస్ ఆదా చేసుకోవచ్చు. సరైన పాత్రల వాడకం, మూతలతో వండటం, ప్రెజర్ కుక్కర్ ఉపయోగించడం, లీకేజీలను తనిఖీ చేయడం వంటివి గ్యాస్ వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. గ్యాస్ ఎక్కువ రోజులు రావడానికి ఈ చిట్కాలు చాలా ముఖ్యం. గ్యాస్ సిలిండర్ల ధర పెరుగుతున్నందున వాటిని తెలివిగా ఉపయోగించడం చాలా ముఖ్యం. వంటగదిలో కొన్ని చిన్న మార్పులు చేయడం వల్ల గ్యాస్ ఆదా అవుతుంది. వంట కూడా ఫాస్ట్‌గా చేయొచ్చు. మీ డబ్బు సైతం ఆదా అవుతుంది. మరి గ్యాస్ ఎక్కువ రోజులు రావాలంటే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.. మూతలను సరిగ్గా వాడండి.. ఎల్లప్పుడూ మూత పెట్టి ఉడికించాలి. ఇది ఆవిరి, వేడిని బంధిస్తుంది, ఆహారం వేగంగా ఉడకడానికి వీలు కల్పిస్తుంది. గ్యాస్ వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మీరు బియ్యం, కూరగాయలు లేదా పప్పులు వండుతున్న సమయంలో ఈ చిన్న టిప్ పెద్ద తేడాను కలిగిస్తుంది. సరైన పాత్ర పరిమాణాన్ని ఎంచుకోండి.. తక్కువ మొత్తంలో ఆహారం వండే సమయంలో పెద్ద పెద్ద పాత్రలు వాడొద్దు. చిన్న పాత్రలు త్వరగా వేడెక్కుతాయి. వంట త్వరగా అవుతుంది. అలాగే గ్యాస్ కూడా ఆదా అవుతుంది. కేజీ వంటకు సరిపడా పాత్రనే ఎంచుకోండి. కేజీ బియ్యానికి మూడు కేజీలు సరిపోయే పాత్ర వాడితే గ్యాస్ ఎక్కువగా ఖర్చు అవుతుంది. ప్రెజర్ కుక్కర్లను వాడండి.. ప్రెజర్ కుక్కర్లు గ్యాస్ ఆదా చేయడానికి గొప్ప సాధనం. పప్పులు, బియ్యం, కూరగాయలు లేదా సూప్‌లను వండడానికి వాటిని ఉపయోగించండి. మీరు సరైన నీటి నిష్పత్తిని ఉపయోగిస్తున్నారని, గరిష్ట సామర్థ్యం కోసం మూత సరిగ్గా కప్పండి. కేజీలు, బలహీనమైన మంటల కోసం క్రమం తప్పకుండా తనిఖీ చేయండి.. బలహీనమైన మంట లేదా గుర్తించబడని గ్యాస్ లీక్ వేగంగా గ్యాస్ క్షీణతకు దారితీస్తుంది. కాలానుగుణంగా సిలిండర్ జాయింట్, నాజిల్‌ను తనిఖీ చేయండి. మంట తక్కువగా లేదా అస్థిరంగా అనిపిస్తే, వెంటనే దాన్ని తనిఖీ చేయండి. ముందుగానే కావలసిన పదార్థాలను సిద్ధం చేసుకోండి.. గ్యాస్ ఆన్ చేసే ముందు తరిగిన కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు సిద్ధంగా ఉంచుకోవడం వల్ల మీ బర్నర్ ఆన్ అయ్యే సమయం తగ్గుతుంది. ఇది వంటను వేగవంతం చేయడమే కాకుండా అనవసరమైన గ్యాస్ వృధాను నివారిస్తుంది. పాత్రకు మంట సరిగ్గా తగిలేలా చూసుకోండి.. వంట చేసే సమయంలో మంట పాత్రకు తగులుతుందా? ఎంత ఎత్తులో ఉందో చూసుకోండి. ఎక్కువ ఎత్తులో ఉంటే మంట సరిగ్గా తగలక, వంట ఆలస్యం అవ్వడంతో పాటు గ్యాస్ కూడా త్వరగా అయిపోతుంది.

# సామాన్యులకు ఊరట..
# పడిపోయిన కోడిగుడ్ల ధరలు.. ఇప్పుడు ఎంతంటే..?



కోడిగుడ్ల ధరలు మళ్లీ తగ్గాయి. గత రెండు నెలలుగా కోడిగుడ్ల ధరలు పెరుగుతున్నాయి. ఒక సమయంలో ఒక్కో కోడిగుడ్డు ధర ఏకంగా రూ.10కి కూడా చేరుకుంది. ప్రస్తుతం ధరలు తగ్గడంతో వినియోగదారులు ఊరట చెందుతున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కోడిగుడ్ల ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. సామాన్యులకు గుడ్‌న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో కోడిగుడ్ల ధరల భారీగా తగ్గాయి. ఒకేసారి వీటి ధరలు పడిపోయాయి. మొన్నటివరకు కోడిగుడ్ల ధరలు ఆకాశాన్నంటాయి. ఒక్కో గుడ్డు ధర రిటైల్ మార్కెట్లో రూ.10 పలికింది. కానీ ఇప్పుడిప్పుడే ధరలు దిగొస్తుండటంతో సామాన్యులు ఊరట చెందుతున్నారు. సామాన్యులకు తక్కువ ఖర్చులో అందుబాటులో ఉండే పదార్థంగా కోడిగుడ్డుని పరిగణిస్తారు. ప్రతీ ఇంట్లో తరచూ గుడ్లను తింటూ ఉంటారు. ధరలు పెరగడంతో మొన్నటివరకు కోడిగుడ్లు తినేందుకు ఎక్కువ మొత్తం ఖర్చు పెట్టాల్సి వచ్చింది. ఇప్పుడు పండుగల సీజన్ ముగియడం, డిమాండ్ లేకపోవడంతో కోడిగుడ్ల ధరలు గణనీయంగా తగ్గిపోయాయి.

**ఇప్పుడు ఒక్కో గుడ్డు ఎంతంటే.**

ప్రస్తుతం ఒక్కో కోడిగుడ్డు ధర రూ.6 పలుకుతోంది. గత నెలలో ఈ ధర ఏకంగా రూ.10కి చేరుకుంది. దీంతో సామాన్యులు కోడిగోడ్డుకు దూరమయ్యారు. ఇప్పుడు ధరల తగ్గడంతో సామాన్యులకు ఉపశమనం లభించింది. ఇక రిటైల్ షాపుల్లో రూ.6కి విక్రయిస్తుండగా.. హోల్‌సేల్ మార్కెట్లో ధర మరింత తగ్గింది. ప్రస్తుతం హోల్‌సేల్ షాపుల్లో ఒక్కో గుడ్డు ధర రూ.5కే లభిస్తోంది. దీంతో హోటల్స్, బేకరీలతో పాటు వీధి వ్యాపారం చేసేవారికి పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది. ఇక గుడ్ల ధరలు తగ్గడంతో సేల్స్ పెరగడం వల్ల హోల్‌సేల్ యజమానులకు కూడా లాభం జరుగుతుందని చెప్పవచ్చు.

**తగ్గడానికి రీజన్ ఇదే..**

కోళ్ల ఉత్పత్తి పెరగడంతో గుడ్ల ఉత్పత్తి కూడా అమాంతం పెరిగింది. గుడ్లు ఎక్కువగా ఉత్పత్తి అవుతుండగా.. సరఫరా తక్కువగా ఉంది. దీని వల్ల డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయినట్లు పౌల్ట్రీ వ్యాపారులు చెబుతున్నారు. ఇక కోళ్లకు పెట్టే దాణా ఖర్చులు కూడా తగ్గుముఖం పట్టాయి. దీంతో కోడిగుడ్ల ధరలు తగ్గినట్లు చెబుతున్నారు. త్వరలో వేసవికాలం ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ధరలు స్థిరంగా ఉండటంతో వినియోగదారులు ఊరట చెందుతున్నారు.

**తగ్గిన చికెన్ ధరలు**

అటు తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు కూడా తగ్గిపోయాయి. గత నెలలో సంక్రాంతి పండుగ డిమాండ్ కారణంగా చికెన్ ధరలు కొండెక్కాయి. కేజీ చికెన్ ఏకంగా రూ.350కి చేరుకుంది. ప్రస్తుతం రూ.100 మేర ధరలు తగ్గాయి. ప్రస్తుతం షాపుల్లో కేజీ చికెన్ రూ.240 నుంచి రూ.250 మధ్య లభిస్తోంది. అటు గత నెలలో కేజీ మటన్ రూ.1500 వరకు చేరుకోగా.. ఇప్పుడు మళ్లీ సాధారణ ధరకు చేరుకున్నాయి. కేజీ మటన్ రూ.700 నుంచి రూ.800 మధ్య పలుకుతోంది. దాదాపు తెలుగు రాష్ట్రాల్లో అన్ని ప్రాంతాల్లో ధరలు పతనమయ్యాయని చెప్పవచ్చు.

# ఉద్యోగం మానేస్తే పీఎఫ్ అకౌంట్
# ఇనాక్టివ్ అవుతుందా.. కేంద్రం బిగ్ అప్డేట్..



ఈపీఎఫ్‌వో అకౌంట్‌పై చాలామందికి సందేహాలు ఉంటాయి. పీఎఫ్ అకౌంట్‌కు కంట్రిబ్యూషన్ ఆగిపోతే ఇనాక్టివ్ అవుతుందా.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వడ్డీ ఆగిపోతుందా అనే అనుమానాలు చాలామందిలో ఉంటాయి. అసలు ఎప్పుడు ఇనాక్టివ్ అవుతుంది? వడ్డీ నిలిచిపోయే అవకాశం ఎప్పుడు ఉంటుంది అనే వాటికి సమాధానాలు ఇప్పుడు చూద్దాం. ఈపీఎఫ్ ఖాతాదారులకు అనేక అనుమానాలు ఉంటాయి. ఉద్యోగం మానేసిన వారితో పాటు పదవీ విరమణ చేసినవారిలో అనేక ప్రశ్నలు సర్వసాధారణంగా ఉంటాయి. పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ఈపీఎఫ్ బ్యాలెన్స్ వడ్డీ వస్తుందా.. అకౌంట్ ఇనాక్టివ్ అయినప్పుడు తిరిగి దానిని యాక్టివ్ చేయవచ్చా? అనే ప్రశ్నలు చాలామందిలో ఉంటాయి. అసలు ఈపీఎఫ్ ఖాతా ఎప్పుడు పనిచేయకుండా ఆగిపోతుంది.. ఒకవేళ ఇనాక్టివ్ అయితే మళ్లీ ఎప్పుడు యాక్టివ్ అవుతుంది.. ఏయే సందర్భాల్లో పీఎఫ్ అకౌంట్ ఇనాక్టివ్ అవుతుంది? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**ఎప్పుడు పనిచేయదు..**

ఫైనల్ సెటిల్మెంట్‌కు ఎలిజిబుల్ అయిన తర్వాత మీ పీఎఫ్ ఖాతాలో మూడు సంవత్సరాలు ఎలాంటి కాంట్రిబ్యూషన్ జమ కాకపోయినా లేదా మూడేళ్ల పాటు ఎలాంటి క్లెయిమ్ దాఖలు చేయపోయినా ఖాతా అనేది ఇనాక్టివ్ అయిపోతుంది. ఇక 58 సంవత్సరాల రిటైర్మెంట్ పీరియడ్ లేదా వేరే దేశానికి వెళ్లిపోవడం, లేదా ఖాతాదారుడు మరణించిన సమయంలో ఆగిపోతుంది. ఇక ఉద్యోగం వదిలేయడం లేదా కొన్ని సంవత్సరాల పాటు ఈపీఎఫ్‌కు ఎలాంటి కాంట్రిబ్యూషన్ జమ కాకపోవడం వల్ల కూడా అకౌంట్ ఆటోమేటిక్‌గా పనిచేయడం ఆగిపోతుంది.

**ఈపీఎఫ్ ఖాతా మాత్రమే..**

అయితే కేవలం ఈపీఎఫ్ సభ్యుల ఐడీ మాత్రమే పనిచేయడం ఆగిపోతుంది. యూనివర్సల్ అకౌంట్ నెంబర్(ఖూచీ) మాత్రం జీవితాంతం యాక్టివ్‌గానే ఉంటుంది. కానీ యూఏఎన్ క్రింద ప్రతీసారి ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఈపీఎఫ్ అకౌంట్‌ను విడిగా పరిగణిస్తారు. మూడేళ్ల పాటు నగదును ఉపసంహరించుకోకపోయినా లేదా ఎటువంటి సహకారం అందించపోయినా ఆ ఖాతా పనిచేయనిదిగా ట్యాగ్ చేయబుతుంది. దీని వల్ల మీకు కేంద్ర ప్రభుత్వం అందించే వార్షిక వడ్డీ కూడా నిలిచిపోతుంది.

**రిటైర్మెంట్ తర్వాత వడ్డీ వస్తుందా..**

ఈపీఎఫ్‌వో నిబంధనల ప్రకారం ఉద్యోగం నుంచి బయటకొచ్చాక ఎటువంటి నగదు చెల్లించకపోతే సభ్యుడికి 58 సంవత్సరాల నిండే వరకు వడ్డీ అందిస్తారు. 58 ఏళ్ల తర్వాత ఫైనల్ సెటిల్మెంట్‌కు అర్హత పొందిన తేదీ నుంచి మూడు సంవత్సరాల వరకు వడ్డీ కొనసాగుతోంది. ఈ మూడేళ్లల్లో ఈపీఎఫ్ బ్యాలెన్స్ క్లెయిమ్ చేయకపోతే ఈ అకౌంట్ పనిచేయడం ఆగిపోవడం వల్ల వడ్డీ అందదు.

**ఎలా యాక్టివేట్ చేసుకోవాలి..**

ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్ కేవైసీ వివరాల అప్డేట్ చేసుకోవాలి

యూఏఎన్ యాక్టివ్‌గా ఉందని మొబైల్ నెంబర్‌తో నిర్ధారించుకోవాలి

యూఏఎన్ పోర్టల్ లేదా ప్రాంతీయ ఈపీఎఫ్‌వో కార్యాలయం ద్వారా క్లెయిమ్ సమర్పించవచ్చు

క్లెయిమ్ ప్రాసెస్ అయ్యాక అకౌంట్ మళ్లీ యాక్టివ్ అవుతుంది.

సకాలంలో కేవైసీ అప్డేట్ చేసుకోవడం లేదా క్లెయిమ్స్ దాఖలు చేయడం వల్ల అకౌంట్‌ను యాక్టివ్‌గా ఉంచుకోవచ్చు

# పెట్టుబడిదారులకు అలర్ట్.. వెండి ధరలు
# ఎలా ఉండబోతున్నాయి నిపుణుల విశ్లేషణ ఇదే!



వీజశలో వెండి ఫ్యూచర్స్ ధర రూ.2.58 లక్షలకు పెరిగింది. ఖూ ఆర్థిక డేటా బలహీనపడటం, ఫెడ్ రేటు కోత అంచనాలు ధరల పెరుగుదలకు కారణం. గతంలో ఢిల్లీలో ధరలు తగ్గినప్పటికీ, సురక్షితమైన స్వర్గధామంగా వెండికి డిమాండ్ పెరుగుతోంది. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో వెండి ఫ్యూచర్స్ ధర 2.52 శాతం అంటే రూ.6,365 పెరిగి కిలోకు రూ.2,58,913కి చేరుకుంది. ఫిబ్రవరి 10న ఢిల్లీలో వెండి ధరలు రూ.7,500 లేదా దాదాపు 3 శాతం తగ్గి కిలోకు రూ.2.64 లక్షలకు చేరుకున్నాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. సోమవారం కిలోకు రూ.2,72,000గా ముగిసిన వెండి ధర నుండి రూ.7,500 తగ్గి కిలోకు రూ.2,64,500కి (అన్ని పన్నులు కలిపి) చేరుకుంది. వెండి ధరల గురించి కమోడిటీ నిపుణుడు అజయ్ సురేష్ కేడియా మాట్లాడుతూ.. బలహీనమైన ఖూ ఆర్థిక డేటా సురక్షితమైన స్వర్గధామ డిమాండ్‌ను పెంచడంతో మునుపటి సెషన్ నష్టాల నుండి తిరిగి పుంజుకుని, వెండి 1 శాతం కంటే ఎక్కువ పెరిగి 82 డాలర్ల దగ్గర ట్రేడవుతుందని అన్నారు. డిసెంబర్ రిటైల్ అమ్మకాలు ఊహించని విధంగా వృద్ధిని చూపించలేదు, ఇది వినియోగదారుల వ్యయంపై పెరుగుతున్న ఒత్తిడిని నొక్కి చెబుతోంది. మార్కెట్లు ప్రస్తుతం సంవత్సరాంతానికి ఫెడరల్ రిజర్వ్ రేటు కోతలలో దాదాపు 60 బేసిస్ పాయింట్లను పరిగణనలోకి తీసుకుంటున్నాయి. అదే సమయంలో విధాన అనిశ్చితి కారణంగా పెట్టుబడిదారులు డాలర్ విలువ కలిగిన ఆస్తుల నుండి దూరంగా ఉంటున్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com